కేయూలో సమ్మె చేస్తున్న కాంట్రాక్టర్ అధ్యాపకులు

కేయూలో కాంట్రాక్టర్ అధ్యాపకుల నిరవధిక సమ్మె

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కాకతీయ యూనివర్సిటీలో నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. యూనివర్సిటీ అడ్మిని స్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట సమ్మెను కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ రిజిస్ట్రార్ సదానందం, యూజేసీ మాజీ కో ఆర్డినేటర్ సారంగపాణి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యూజీసీ నిబంధనల్లో ఎక్కడా కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయొద్దని లేదని, కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగానే సీఎం రేవంత్‌రెడ్డి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీక్షలో కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకులు శ్రీధర్‌కుమార్ లోథ్, వీణ, సంగీత్, శశిధర్, కిషన్ దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో కరుణాకర్ రావు, సంకినేని వెంకన్న, ప్రవీణ్, మాదాసి కనకయ్య, సాదు రాజేశ్ పాల్గొన్నారు.

పార్ట్‌టైం అధ్యాపకుల పోరాటానికి మద్దతు ఇవ్వండి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : ఉద్యోగ భద్రత కోసం పార్ట్‌టైం అధ్యాపకులు చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు రాంబాబు వివిధ వర్గాలు, సంఘాలకు విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధ్యాపక నియామకాల్లో పార్ట్‌టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, సర్వీస్‌ను పరిగణలోకి తీసుకొని జీవో జీవో 21 మార్గదర్శకాలను మార్చాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి సోమవారం నుంచి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి నరేంద్రనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజీనాయక్, అధ్యాపకులు భిక్షపతి, కిరణ్‌కుమార్, రాజ్‌కుమార్, రాజన్న, సురేశ్, సోమశేఖర్ పాల్గొన్నారు.

రోడ్డుపైనే ఇసుక లోడింగ్

- వాహనదారులకు తప్పని తిప్పలు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు

మర్కజీ స్కూల్ వద్ద ప్రధాన రహదారిలో ట్రాక్టర్‌లో ఇసుక లోడింగ్ చేస్తున్న దృశ్యం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : హనుమకొండ ప్రభుత్వ మర్కజీ స్కూల్ ప్రధాన రహదారిలోనే లారీల్లో ఇసుక లోడింగ్ యథేచ్ఛగా కొనసాగుతున్నది. ప్రధాన రహదారిపైనే లారీ, ట్రాక్టర్‌ను అడ్డంగా పెట్టి లోడింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అటువైపు నుంచే వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు. పోలీసులకు సమాచారం అందజేసినప్పటికీ అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిత్యం ఈ ప్రధాన రహదారితో పాటు కేయూ రోడ్డులోని చేపల బ్రిడ్జి వద్ద, రెడ్డికాలనీ, పెద్దమ్మగడ్డ బ్రిడ్జి వద్ద ప్రతిరోజూ భారీ వాహనాలను సైతం నిలిపి లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్నారని, పలుమార్లు ప్రమాదాల బారిన పడ్డామని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పరకాలలో రన్ ఫర్ జీసస్

పరకాల, ఏప్రిల్ 19 : పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని పలువురు క్రిస్టియన్‌లు ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మొదలైన రన్ ఆర్టీసీ డిపో వరకు కొనసాగింది.

తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- భట్టుపల్లిలో 44, 45వ డివిజన్ల కార్యకర్తలతో సన్నాహక సమావేశం

మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మడికొండ, ఏప్రిల్ 19 : తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. భట్టుపల్లిలోని ఏజీఆర్ గార్డెన్స్‌లో గ్రేటర్ 44, 45వ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో ఆయన రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్షలాదిగా తరలివెళ్లి 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. మోసపూరిత హామీలతో ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాని ఎండగట్టాలని చెప్పారు. ప్రజలు కూడా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం త్వరలోనే ఉందన్నారు. కాగా, బీఆర్ఎస్ యూత్ 45వ డివిజన్ ప్రెసిడెంట్ కత్తెరశాల కన్ని యూత్ ఆధ్వర్యంలో ఎర్రబెల్లికి రూ.2వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి, నాయకులు జయపాల్‌రెడ్డి, వీరభద్రయ్య, రజినీకర్‌రెడ్డి, అరూరి రంజిత్‌కుమార్, శాంతికుమార్ పాల్గొన్నారు.

కమాన్‌ను ఢీకొన్న టిప్పర్

మడికొండ, ఏప్రిల్ 19 : మడికొండ మీదుగా ధర్మసాగర్ వెళ్లే భారీ వాహనాలను నియంత్రించేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన కమాన్‌ను టిప్పర్ ఢీకొన్నది. మడికొండ, ధర్మసాగర్ రహదారి వెడల్పు లేకపోవడంతో భారీ వాహనాల రాకపోకలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, మూలమలుపు వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని గ్రామ ప్రజలు పలుమార్లు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆరు నెలల కిందట పోలీసులు కమాన్ ఏర్పాటు చేయగా, రెండో రోజే భారీ లారీ ఢీకొని విరిగింది. కాగా, ఈ నెల 12న నూతనంగా పోలీసులు మరో కమాన్ ఏర్పాటు చేయగా, శనివారం టిప్పర్ ఢీకొన్నది.

ఇంజినీర్లను జోన్-1కు బదిలీ చేయడం దారుణం

హసన్‌పర్తి, ఏప్రిల్ 19 : మల్టీజోన్-2 ఇంజినీర్లను మల్టీజోన్-1కు బదిలీ చేయడం రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధమని ఉమ్మడి జిల్లా ఇంజినీర్లు అన్నారు. చింతగట్టు క్యాంపులో రాష్ట్ర నీటి పారుదల శాఖ మల్టీజోన్-1 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి 18 జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన మల్టీజోన్ బదిలీల మెమో ప్రకారం మల్టీజోన్-1కు జరుగుతున్న అన్యాయాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రపతి ఉత్తర్వులు 2018లో బదిలీ అనే పదం తొలగించారని, ఉద్యోగులు ఎక్కడైనా పని చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల నాయకులు సమరసేన్, అభినవ్‌రెడ్డి, గూలాం యర్జానీ, ప్రశాంత్, రంజిత్‌కుమార్, ప్రణయ్‌కుమార్, విద్యాసాగర్, ఓంసింగ్, సాయిరాజ్, అమీద్ పాల్గొన్నారు.

డివిజన్లలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

వరంగల్, ఏప్రిల్ 19 : గ్రేటర్ డివిజన్లలో పేరుకుపోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా నాయకులు ఉప్పలయ్య డిమాండ్ చేశారు. శనివారం నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయం ఎదుట పశ్చిమ శాఖ కార్యదర్శి వాంకడోత్ వీరన్న ఆధ్వర్యంలో ధర్నా చేశారు. వెంకట్, భాను, రమాదేవి పాల్గొన్నారు.

21న వరంగల్ ఐటీఐలో అప్రెంటిస్‌షిప్ మేళా

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : వరంగల్ ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 21న హైదరాబాద్ ఎంఆర్ఎఫ్ మ్యానిఫ్యాక్చరింగ్ ఆధ్వర్యంలో పురుష అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్ మేళా, జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చందర్ తెలిపారు. అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకొని ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఆత్మకూరు/నడికూడ/పరకాల, ఏప్రిల్ 19 : అగ్రంపహాడ్, బ్రహ్మణపల్లి, కటాక్షపురం, పెంచికలపేట గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద- సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం లలితా దేవి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాజు, నాగెల్లి సామ్యేల్ పాల్గొన్నారు. నడికూడ మండలంలోని నర్సక్కపల్లి, చర్లపల్లి, నార్లాపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ప్రారంభించారు. ఏపీఎం రమాదేవి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పాల్గొన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దని ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కోరారు. పరకాల మండలంలోని పోచారం, లక్ష్మీపురం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. నోడల్ ఆఫీసర్ జ్యోతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దాసరి భిక్షపతి, బుడిమె రాజయ్య పాల్గొన్నారు.

ఘనంగా బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

కమలాపూర్, ఏప్రిల్ 19 : మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. పాఠశాల చైర్మన్ బండారి రాధ, ప్రధానోపాధ్యాయురాలు వాణి, నాయకులు నద్దునూరి ప్రసాద్, ర్యాకం శ్రీనివాస్, సత్యపాల్, రాము, శోభ పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

పరకాల/ఆత్మకూరు/నడికూడ, ఏప్రిల్ 19 : గ్రామాల్లో అర్హులనే ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఎంపిక చేయాలని మండల ప్రత్యేకాధికారి విజయ భాస్కర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, జీపీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులకు లబ్ధిదారుల ఎంపిక, గృహ నిర్మాణంపై ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదల జాబితా తయారు చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. శనివారం ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అవగాహన సదుస్సు ఏర్పాటు చేశారు. ఎంపీవో విమల పాల్గొన్నారు. నడికూడ రైతు వేదికలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల అవగాహన సదస్సు ఎంపీడీవో గజ్జల విమల ఆధ్వర్యంలో నిర్వహించారు. హౌసింగ్ పీడీ రవీందర్ మాట్లాడుతూ.. జనాభా ప్రాతిపదికన మండలానికి 347 ఇండ్లు మంజూరయ్యాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 400 నుంచి 550 చదరపు గజాల్లో ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో రవి పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి, ఏప్రిల్ 19 : మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో మహిళా సంఘాలు, జేఏసీ ఆధ్వర్యంలో శనివారం డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ నెల 21న మండలంలోని మాణిక్యాపూర్ గ్రామంలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర జరుగనున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ముల్కనూరు ఎస్సై సాయి బాబు, ఎంఈవో సునీతారాణి, ఏపీవో దేవానంద్, జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మి, డ్యాగల సారయ్య, చేప్యాల ప్రకాశ్, కుమారస్వామి పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి

దామెర, ఏప్రిల్ 19 : ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని దామెర ఫీల్డ్ అసిస్టెంట్ల సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్లు శంకర్, కుమారస్వామి, లింగమూర్తి, భిక్షపతి, శ్రీనివాస్, రాజయ్య, రాజేశ్వరి, వసంత పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తరలించాలి

మడికొండ, ఏప్రిల్ 19 : డంపింగ్ యార్డును తరలించాలని కోరుతూ గ్రేటర్ 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి ఆధ్వర్యంలో మడికొండ, రాంపూర్‌లోని విద్యార్థులు, పాఠశాలల యాజమాన్యాలు, సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వాహకులు, మహిళా సంఘాలు సీఎం రేవంత్ రెడ్డికి 6వేల పోస్టు కార్డులను పోస్టు చేశారు. యార్డు ఎత్తివేయకుంటే నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు.

క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో జాబ్ పొందొచ్చు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : అటెండర్ నుంచి గ్రూప్-1 వరకు వివిధ ఉద్యోగాలు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటా ద్వారా పొందవచ్చని జాతీయ అథ్లెట్ పసుపునాటి అశోక్ అన్నారు. లాల్ బహదూర్ కళాశాల వార్షికోత్సవం శనివారం ప్రిన్సిపాల్ అరుణ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగంలో తెలంగాణ గవర్నమెంట్ 2 శాతం స్పోర్ట్స్ కోటా కేటాయించడం జరిగిందని, తానూ ఇదే కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూనే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. క్రమశిక్షణతో కష్టపడితే విజయం లభిస్తుందన్నారు. గాయకుడు నెల్లుట్ల సుమన్, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి, కాలేజీ ఫిజికల్ డైరెక్టర్, ఫ్లయింగ్ ఆఫీసర్ ప్రభాకర్, సాంస్కృతిక విభాగాధిపతి సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బస్సు

హసన్‌పర్తి, ఏప్రిల్ 19 : వేములవాడ నుంచి ఆరుగురు ప్రయాణికులతో వస్తున్న ఆర్టీసీ బస్సు శనివారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు ఎస్సార్ యూనివర్సిటీ సమీపంలో ఓ చెట్టును ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఒకరికి స్వల్ప గాయాలు కాగా, ప్రమాద స్థలానికి చేరుకున్న ఎల్కతుర్తి, హసన్‌పర్తి పోలీసులు అతడికి 108 సిబ్బందితో ప్రాథమిక చికిత్స చేయించారు.

అకాల వర్షం.. అపార నష్టం

కొత్తకొండలో తడిసిన ధాన్యం ఆరబెట్టేందుకు ఎత్తుతున్న రైతులు

ముత్తారంలో కాలిపోయిన ధాన్యం

భీమదేవరపల్లి, ఏప్రిల్ 19 : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈదురు గాలులతో కూడిన వర్షం ఒకేసారి రావడంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈదురు గాలులకు మామిడి తోటల్లో కాయలు పెద్ద ఎత్తున రాలిపోయాయి. కల్లాల వద్ద ఆరబోసిన ధాన్యం, మక్కజొన్న తడవకుండా రైతులు టార్పాలిన్ కవర్లు కప్పే ప్రయత్నం చేశారు. ముత్తారం గ్రామంలో వడ్డేపల్లి నరసయ్య, వెంకటస్వామికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురు గాలుల వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగి నరసయ్యకు చెందిన 20 మామిడి చెట్లు కాలిపోయాయి. వెంకటస్వామికి చెందిన ఆరబోసిన 40 బస్తాల ధాన్యం, 10కి పైగా సపోటా చెట్లు, బోరు పైపులు, పరదాలు కాలి బూడిదయ్యాయి.

పంటల కొనుగోలుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి

హనుమకొండ, ఏప్రిల్ 19 : యాసంగి పంటల కొనుగోలుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ హాన్‌తో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, డీసీఎస్‌వో కొమురయ్య, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డీఎం మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఇరిగేషన్ ఎస్సీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గన్నీ సంచులు ఇవ్వకుంటే రైతులతో ధర్నా

- బ్రోకర్లతో చేతులు కలిపిన సివిల్ సప్లయ్ అధికారులు
- ఆంక్షలతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

కమలాపూర్, ఏప్రిల్ 19 : గన్నీ సంచులు (బార్ దాన్) ఇవ్వకుండా ఇబ్బంది పెడితే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం మండలంలోని గూడూరు గ్రామంలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. సివిల్ సప్లయ్ అధికారులు గన్నీ సంచులు ఇవ్వడం లేదని, దీంతో కొనుగోలు కేంద్రంలో దాన్యం నిల్వలు పేరుకుపోయినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రం నుంచే సివిల్ సప్లయ్ కమిషనర్, కలెక్టర్ ప్రావీణ్యతో ఫోన్‌లో మాట్లాడారు. సివిల్ సప్లయ్ అధికారులు బ్రోకర్లతో చేతులు కలిపి రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు చెప్పారు. రైతులు ట్రాక్టర్లతో ధాన్యం తరలిస్తే ఇబ్బందేమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ లారీలోనే నాలుగు కుప్పలు(వేర్వేరు ధాన్యం) కలిపి మిల్లుకు తరలిస్తే మిల్లర్ పేషీ పెడితే రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. సివిల్ సప్లయ్ అధికారులు రైతులు తమ సొంతంగా ధాన్యం తరలించుకుంటే కాంట్రాక్టర్‌కు చెల్లించే కమీషన్ రైతులకు ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పది రోజులు అవుతున్నదని, ఇప్పటి వరకు గన్నీ సంచులు సరిపడా ఇవ్వకపోవడంతో అకాల వర్షంతో ధాన్యం తడిస్తే బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. పౌరసరపరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం నిల్వలు వెంటనే కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతులకు ఇబ్బంది కలిగితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. సాయంత్రం లోగా అధికారులు స్పందించి గన్నీ సంచుల సమస్య తీర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఉప్పల్ గ్రామంలో కొనుగోలు కేంద్రంలో పోసిన రైతులకు మాత్రమే గన్నీ సంచులు ఇస్తామని ఆంక్షలు పెడుతున్నట్లు రైతులు చెప్పారు. కొనలేక కొర్రీలు పెడితే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తానని తెలిపారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్‌రావు, వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ తక్కళ్లపల్లి సత్యనారాయణరావు, నాయకులు లక్ష్మణ్‌రావు, కృష్ణప్రసాద్, శ్రీనివాస్, రాజమౌళి, కార్యకర్తలు ఉన్నారు.

గూడూరులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

టీచర్ ట్రైనింగ్ కోర్స్

jobs Apply Now!

★ గీజుబాయ్ వారి సమ్మర్ Pre-Primary Teacher Training Course(PPTTC) ప్లేవే మెథడ్, May 2 నుండి May 12 వరకు , 10 రోజుల శిక్షణ, ట్రైనింగ్‌కి హాజరై SETWIN Govt. సర్టిఫికెట్ & 100% ఉద్యోగ అవకాశం, 9989194693 HNK.

NTW-000

WANTED TEACHERS

★Wanted Male & Female Teachers for Nursery to 10th for all Subjects, Handsume Salary for Fluent English, V.P., PET, Warden, Cook, Watchman also Wanted Elohim School, Kommala. 7702026999, 9390112329.

NTW-000

TO-LET

★TO-LET For Office / Hostel / Commercial only KAVERI RESTAURENT BUILDING Ground floor &1st Floor beside SBI,Bheemaram Cont:9989928919.

NTW-17570

BRS T-SHIRTS

★వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే BRS సభకు మీ నాయకుడి & మీ ఫోటోతో ఉన్న T-SHIRTS మీరు కోరిన విధంగా ప్రింట్ చేసి ఇస్తాము. 7416385350.

NT-325302-All

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-000

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

PLOT FOR SALE

★ గేటెడ్ కమ్యూనిటి ప్లాట్లు మచ్చాపూర్ బస్టాండు ప్రక్కన అతి తక్కువ ధరలలో అమ్మకమునకు కలవు. టెక్స్‌టైల్ పార్కుకు 10 ని॥ల జర్నీ. సెల్: 7702026999, 9390112329

NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

జేఈఈ మెయిన్స్ -2025లో షైన్ ప్రభంజనం



జీ వికాస్ సీహెచ్ శ్రీతన్ పీ శ్రీమహేశ్

హనుమకొండ, ఏప్రిల్ 19 : జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో 98.67 పర్సంటేజీ సాధించడంతో పాటు కార్పొరేట్ విద్యా సంస్థలకు సమానంగా ఫలితాలు వచ్చాయని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, పీ రాజేంద్రకుమార్, మూగుల రమేశ్ సంయుక్తంగా తెలిపారు. మంగళవారం విడుదల చేసిన జేఈఈ ఫలితాల్లో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులను సైతం ఆణిముత్యాలుగా తయారు చేశామని తెలిపారు. జాతీయ స్థాయిలో పర్సెంటేజీ సాధించిన పీ శ్రీమహేష్ (98.67పర్సంటేజీ), జీ వికాస్ (98.59), సీహెచ్ శ్రీతన్ (96.04)ను అభినందించారు. వీరితో పాటు 29 మంది విద్యార్థులు 90శాతం పర్సంటేజీకి పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడంతో ఈ విజయాలు సాధించారన్నారు. కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటీ కో ఆర్డినేటర్ రమేశ్ యాదవ్, కళాశాలల ప్రిన్సిపాళ్లు మారబోయిన రాజు గౌడ్, శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో రెజోనెన్స్ విజయకేతనం

విజయకేతనం చూపిస్తున్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

హనుమకొండ, ఏప్రిల్ 19 : జాతీయ స్థాయి పోటీ పరీక్ష జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రెజోనెన్స్ వరంగల్ బ్రాంచ్ అద్భుత విజయాలను నమోదు చేసి, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నంబర్‌వన్ జేఈఈ కోచింగ్ కళాశాలగా నిలిచిందని విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి అన్నారు. ఈసారి 11 మంది విద్యార్థులు 99పైగా పర్సంటేజీ సాధించగా, 64 మంది విద్యార్థులు 95పైగా, 161 మంది విద్యార్థులు 90 పైన పర్సంటేజీ సాధించారన్నారు. జాతీయ స్థాయిలో ఏఐఆర్ 13, 236, 306, 949, 988 ర్యాంకులను కైవశం చేసుకున్నారని తెలిపారు. ఇకపై కూడా జాతీయ స్థాయి పోటీ పరీ